




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 12 జూలై 2025 పేజీలు 11


# ఎక్కడి పనులు అక్కడే..!

- అభివృద్ధికి నోచుకోని మన్సూరాబాద్ డివిజన్
- డివిజన్ శివారు కాలనీల్లో రాజ్యమేలుతున్న సమస్యలు
- వీరన్నగుట్ట, శిర్డీసాయినగర్ కాలనీలో మేడిపండు చందంగా పనులు
- రామాలయానికి రూ.పది లక్షల హామీ నీటిపై రాతలే..
- పలుకాలనీల్లో కుంటుపడిన అభివృద్ధి
- పట్టించుకోని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్





హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి నోచుకోలేకపోతోంది. ముఖ్యంగా డివిజన్ శివారు ప్రాంతాలపై ఫోకస్ పెట్టకపోవడమే కారణంగా చెప్పవచ్చు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా పని చేస్తున్న స్థానిక కార్పొరేటర్ తన డివిజన్‌లోని అభివృద్ధిని మాత్రం గాలికి వదిలేశారు. నిత్యం మార్నింగ్ వాక్ అంటూ కాలనీల్లో పర్యటిస్తున్నారంటూ చెప్పుకుంటుండగా, అభివృద్ధి జరిగిన కాలనీలకు మాత్రమే మార్నింగ్ వాక్ అంటూ వెళ్తున్నారనే అపవాదు ఉన్నది. గెలిస్తే ఆలయాభివృద్ధికి కృషి చేస్తానంటూ రూ.10 లక్షలు అందిస్తానని వీరన్నగుట్ట శ్రీసీతారామాంజనేయ స్వామి గుడి వద్ద హామీ ఇచ్చారే తప్ప ఇప్పటి వరకు అటువైపు కూడా వెళ్లకపోవడంతో అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తారనేనని స్థానిక ప్రజలు అంటున్నారు. మరో నాలుగైదు నెలలు గడిస్తే కార్పొరేటర్ పిర్యడ్ ముగుస్తుండడంతో ఇప్పటికైనా ఆయా పనులపై దృష్టిపెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**అభివృద్ధికి నోచుకోని కాలనీలు...** మన్సూరాబాద్ డివిజన్, హైదరాబాద్ శివారు కాలనీల్లో ప్రగతి ఇంకా పట్టాలు ఎక్కనే లేదు. ఎక్కడ చూసినా కాలనీలు పెరుగుతున్నాయి. కానీ, సౌకర్యాలు, వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బొమ్మలగుడి ప్రాంతంలో వానొస్తే చాలు రోడ్డుపై నీళ్లు నిలుస్తూ చెరువులను తలపిస్తున్నాయి. శివంహిల్స్, సీఎస్ ఆర్ కాలనీ, ఆకాశ్‌నగర్, వీరన్నగుట్ట శిర్డీసాయినగర్ కాలనీల్లో ఇంకా సీసీ రోడ్లు

మిగతా 2లో

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్ డివిజన్, నెహ్రూనగర్ కాలనీలో డ్రైనేజి పనులకు శంకుస్థాపన



కాప్రా,మేజర్ న్యూస్ : మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి నెహ్రూనగర్ కాలనీలో రూ 5 లక్షల 50 వేలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, స్థానిక నాయ కులు బోదాసు లక్ష్మీ నారా యణ, నాగారం బాబు, నాగరం చంద్రశేఖర్, మల్లేష్ గౌడ్, రమణ, లింగం, శ్రీనివా స్, అంజి,రాజేష్,రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తదుపరి తరం ఎత్తైన భవనాలపై

# జాతీయ సదస్సు



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : ఎత్తైన భవనాల నిర్మాణంలో మిశ్రమ నిర్మాణాలు, ఉక్కు నిర్మాణాల పురోగతిపై హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్ల సంఘం (భారతదేశం) హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశాన్ని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్ కాచర్ల, పాలక మండలి సభ్యుడు, ఇమ్మీడియేట్ పూర్వ అధ్యక్షుడు కాశీరాం అడెపు, వైస్ ఛైర్మన్ మరియు ఇన్ చార్జ్ ఛైర్మన్ భీమ్ రావు జలిగామ, గౌరవ కార్యదర్శి సి. రమేష్, కో ఆప్షన్ సభ్యుడు సుధాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ భవన సాంకేతికతలు, పర్యావరణ అనుకూల రూపకల్పన, అత్యాధునిక పదార్థాలు, భద్రత నియమాలు, వర్టికల్ మౌలిక సదుపాయాల సవాళ్లు, అవకాశాలపై చర్చలు జరుగుతున్నాయి. వేగవంతమైన పట్టణీకరణ నేపథ్యంలో ఎత్తైన భవనాలు ప్రధాన భూభాగ సమస్యకు పరిష్కారం అవుతున్నాయని, వీటి రూపకల్పన, నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై సమావేశం దృష్టి సారిస్తుందని నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో దేశవ్యాప్తంగా 800 మందికి పైగా సివిల్ ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు, పట్టణ రూపకల్పకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. 14 మంది ప్రఖ్యాత నిపుణులు వివిధ అంశాలపై ప్రసంగిస్తున్నారు. స్థిరమైన పట్టణ మౌలిక

మిగతా 2లో

# బీసీల ఐక్య పోరాటాల ఫలితమే 42 శాతం రిజర్వేషన్లు

- బీసీల పోరాట విజయం
- అగ్రకులాలు సైతం మద్దతు తెలుపుతున్నాయి
- రాజ్యాంగం, చట్టం, న్యాయపరంగా బలంగా ఉంది
- సుప్రీంకోర్టు తీర్పులో 50% సీలింగ్ అవుట్ డేటుగా ప్రకటించింది
- హైకోర్టు సుప్రీంకోర్టులను కెవిఎట్ ఫైల్ చేయాలి
- రిజర్వేషన్ల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించింది
- 9 షెడ్యూలు సాధ్యపడనందున ఆర్డినెన్స్‌తో ఎన్నికలు పెట్టాలి
- అందరం ఏకమై కాపాడుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో వ్యవహరించినందున అభినందనలు తెలుపుతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. రిజర్వేషన్ల సాధనలో అన్ని కుల సంఘాల పాత్ర ఉన్నదని, ఇది బీసీల పోరాట విజయమని ఆయన కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ నాయకులు గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఇతర బీసీ నేతలతో కలిసి ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. రాజ్యాంగంలోని 246 డి6 ఆర్టికల్ రిజర్వేషన్ కల్పన రాష్ట్ర ప్రభుత్వాలకి కల్పించిందన్నారు. హైకోర్టు తీర్పు మేరకు ఆర్డినెన్స్ తో రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు జరపాలని కోరారు. ఈ రిజర్వేషన్ల కల్పనకు అగ్రకులాలు సైతం మద్దతు తెలుపుతున్నాయని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి 50 శాతం సీలింగ్ అవుట్ డేటెడ్ గా మిగిలిపోయింది అన్నారు. డెడికేషన్ కమిటీ సిఫార్సుల మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నందున కోర్టుకు వెళ్లే అవకాశం ఉండదని వెల్లడించారు.

మిగతా 2లో



# హయత్ నగర్ గవర్నమెంట్ స్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ గవర్నమెంట్ స్కూల్లో 1994 - 95 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత మళ్లీ కలిశారు. శుక్రవారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా వారు కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. చిన్ననాటి ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు వసంతకుమారి, అరుణ్ కుమార్, సువర్ణ కుమార్, భారతి, శారద, నిర్మల, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, ఒకటప్పయ్య, అనంతయ్య, పాపిరెడ్డి పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు కృష్ణ, మహిపాల్, వెంకటేష్, శ్రీశైలం, కుమార్, జంగయ్య, గణేష్, సృజన, ధనలక్ష్మి, వెంకటరమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# వనస్థలిపురంలో ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

## గురువులను సత్కరించిన బిజెపి నాయకులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ః-ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో గురు పూర్ణిమ దినోత్సవం సందర్భంగా గురువులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేలందిస్తున్న గురువులను సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.వి.ఎస్ ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ సంస్కృతి పరంపరలను నిలిపే బాధ్యత గురువులదే అన్నారు. వారు చూపిన మార్గం సమాజ నిర్మాణానికి దిశానిర్దేశం చేస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గురువులను గౌరవించడం మన భారతీయ సంస్కృతిలో అత్యంత ప్రాముఖ్యమైన అంశం, యువత సద్గురువులు ఆశీస్సులతో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నర్సింహ్మారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, కార్పోరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, డివిజన్ బిజెపి అధ్యక్షులు నూతి శ్రీనివాస్‌రావు, జయప్రకాష్, మల్లేష్‌గౌడ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి నందికొండ గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి కాలువల పనులను పరిశీలించిన కార్పొరేటర్ -కంది శైలజ శ్రీకాంత్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ రోడ్ నెం.08 లో జరుగుతున్న నీటి కాలువల పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఏ.ఈ. లావణ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యమైన విషయంలో రాజీపడకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.



### బిజెపి నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ సోషల్ మీడియా వేదికగా హైదరాబాద్ సెంట్రల్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్య దర్శి కేశ బోయిన శ్రీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవా రం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పలువురు బిజెపి నాయకులు, స్నేహితులు, అధికారులు ,అభిమానులు సైతం తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన మీడియాకు వివరించారు.

### టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్‌హుస్సేనీకి జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన వర్కల సత్యనారాయణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేకంగా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వర్కల సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి ఆర్. మహేందర్‌లుకల్సి ముజీబ్‌హుస్సేనీకి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

# సన్మానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మనం ఫౌండేషన్ వారు 2025గాను కవితల పోటీ నిర్వహించారు.దానిలో ముగ్గురిని సెలెక్ట్ చేశారు. ఈసందర్భంగా ఈరోజు త్యాగరాయ గానసభ లో మాకు సన్మానం చేశారు. ఆ సందర్భంలో కవి సమ్మేళనం కూడా నిర్వహించారు. కవులకు సన్మానాలు చేశారు. దీనికి అధ్యక్షుడుగా శ్రీ రఘువీర్ ప్రతాప్ గారు.ముఖ్య అతిథులుగా పద్మా చారి గారు, జాబిలి చాంద్ పాషా,డా. ప్రసన్నకుమార్ దలై గార్లు ఉన్నారు. సుమారు 60మంది కవులు పాల్గొన్నారు.దైవజ్ఞ శర్మ హాజరయ్యారు.

# భరత నాట్య గురువు 'రాగరంజని'కి 95వ పురస్కార ప్రదానం నేడు..!



ముషీరాబాద్,మేజర్ న్యూస్ ః రాగనాట్యాలయ డైరెక్టర్ రాగరంజని (భరతనాట్యగురువు) 95వ అవార్డును నేడు అందుకోనున్నారు. త్యాగరాయగానసభలో శిఖరం ఆర్ట్‌థియేటర్స్ గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నారు.ఈ వేడుకలో రాగరంజనికి సత్కారం నిర్వహిస్తున్నారు. తాను 100 అవార్డులు అందుకోవాలనే లక్ష్యం ఆమెది. ఈ కలకు చేరువ అవుతున్నందుకు రాగరంజని ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.మహ్మద్ షరీఫ్,దైవ జ్ఞశర్మ,దామోదరం నాగేందర్ అతిథులుగా హాజరవుతున్నారు.ఈ కార్యక్రమంలో రాగరంజని గౌరవ అతిథిగా హాజరవుతున్నారు. ఈమేరకు ఆమె ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

### బీసీల ఐక్య పోరాటాల ఫలితమే 42 శాతం రిజర్వేషన్లు

**మొదటి పేజీ తరువాయి :**రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులలో కేవియట్ పిటీషన్ వేసి బలమైన వాదనలు వినిపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలన్నారు. ఇది చట్టసభలలో రిజర్వేషన్లకు పునాదిగా నిలుస్తుందని తెలిపారు. రాజ్యాంగం, చట్టం, న్యాయపరంగా బలంగా ఉన్నందున కోర్టులకు వెళ్లే పరిస్థితులు లేవని తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘం నాయకులు నీలా వెంకటేష్, అంబాల నారాయణ గౌడ్, రాజేందర్, ఐక్యవేదిక అనంతయ్య, బీసీ యువజన సంఘం జిల్ల పల్లి అంజి, మోడీ రాందేవ్, బీసీ సంఘం నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఎక్కడి పనులు అక్కడే..!

**మొదటి పేజీ తరువాయి :**కూడా వేయకపోవడంతో ప్రజలు బురద రోడ్లపై ప్రయాణం కొనసాగిస్తున్నారు. వీరన్నగుట్ట వంటి ప్రాంతాల్లో రోడ్లకు మధ్యలోనే స్తంభాలు ఉండడంతో స్థానిక ప్రజలు వాహనాలతో వెళ్లాలంటేనే జంకుతున్నారు. పలు కాలనీల్లో పార్కులను అభివృద్ధి చేస్తామని చెప్పిన స్థానిక కార్పొరేటర్ ఇప్పటికి కూడా అటువైపు తొంగి చూడడం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**దేవుడికి ఇచ్చిన హామీ గాలి..** మన్సూరాబాద్ డివిజన్‌లో తాను కార్పొరేటర్‌గా గెలిస్తే వీరన్నగుట్ట శిర్డీసాయినగర్ కాలనీలోని,శివగంగ కాలనీ శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతుగా రూ.10 లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్‌గా గెలుపొందిన కొప్పుల నర్సింహారెడ్డి ప్రస్తుతం డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా కూడా కొనసాగుతున్నారు. కానీ, ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చుకోలేకపోయారు. రూ.2 లక్షలు మాత్రమే ఆలయాభివృద్ధికి ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. కాగా, ఇదే ఆలయంలో దాతలు ముందుకొచ్చి ఏర్పాటు చేసిన హుండీలో చోరీ జరగడంతో ఆలయానికి ప్రహరీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చోరీలను నివారించవచ్చని కాలనీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**కార్పొరేటర్ల పదవికి మరో నాలుగైదు నెలలే..** కార్పొరేటర్ల పదవి మరో నాలుగైదు నెలల్లో ముగుస్తుండడంతో స్థానిక ప్రజలు తమ కాలనీ అభివృద్ధి ఏమైనట్లని ప్రశ్నిస్తున్నారు. నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే మీ కాలనీలో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన కార్పొరేటర్లు ఇప్పుడు అభివృద్ధి చేయని కాలనీల వైపు చూడడం లేదని, తాము అభివృద్ధి చేశామని చెప్పుకునేందుకు ప్రగతి పనులు చేపట్టిన కాలనీల వైపే వెళ్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా వారి పిర్యడ్ పూర్తవ్వక ముందే ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేలా పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### తదుపరి తరం ఎత్తైన భవనాలపై జాతీయ సదస్సు

**మొదటి పేజీ తరువాయి :** సదుపాయాలు, స్మార్ట్ భవన పరిష్కారాలు, తదుపరి తరం నిర్మాణ పదార్థాలపై వీరి ప్రసంగాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్ కాచర్ల మాట్లాడుతూ, "మన భవనాలు కేవలం నిర్మాణాలు కాదు, భవిష్యత్ తరాలకు పర్యావరణ అనుకూలమైన వారసత్వం. మనం కీలక దశలో ఉన్నాం. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఎత్తైన భవనాలు అవసరమవుతున్నాయి. ఈ సమావేశం సాంకేతిక ఆవిష్కరణలకు, పర్యావరణ పరిరక్షణకు వేదిక అవుతుంది" అని అన్నారు. పూర్వ అధ్యక్షుడు కాశీరాం అడెపు మాట్లాడుతూ, "పట్టణ ప్రాంతాల వర్టికల్ వృద్ధి ఇంజనీర్‌లకు సవాళ్లతో పాటు అవకాశాలు కూడా కల్పిస్తోంది. ఈ సదస్సు సురక్షితమైన, స్థిరమైన, ఆధునిక నిర్మాణాలను ప్రోత్సహిస్తుంది" అని తెలిపారు. వైస్ చైర్మన్ భీమ్ రావు జలిగామ మాట్లాడుతూ, "తెలివైన, పర్యావరణ అనుకూల నగరాల కోసం ఇంజనీర్‌లు బాధ్యతతో ఆవిష్కరణలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ సమావేశం అదే దిశలో ముందడుగు" అన్నారు. గౌరవ కార్యదర్శి సి. రమేష్ మాట్లాడుతూ, "ఇంజనీరింగ్ సమాజానికి ఇది జ్ఞాన భాగస్వామ్య వేదిక. పర్యావరణ పరిరక్షణ, మిశ్రమ నిర్మాణాల్లో తాజా పరిశోధనలను బలోపేతం చేయడం దీని ముఖ్య లక్ష్యం" అని చెప్పారు. ఈ సదస్సుకు జై రాజ్ ఉక్కు ప్రధాన సమర్పకంగా, కిర్బీ బిల్డింగ్ వ్యవస్థలు, యూనిటెక్ నిర్మాణ వ్యవస్థలు సహ సమర్పకులుగా మద్దతు ఇవ్వడం ద్వారా, ఎత్తైన భవనాల నిర్మాణ రంగానికి తమ నిబద్ధతను వ్యక్తం చేశాయి.

# అపూర్వ గౌరవం




మనం ఫౌండేషన్ వారి తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ప్రముఖ రచయిత, అనువాదకుడు, కవి మొహమ్మద్ అబ్దుల్ రషీద్ గారిని మనం ఫౌండేషన్ హనరేబుల్ ప్రెసిడెంట్ గా నియమించి, బెస్ట్ పోయట్ ఆఫ్ ద ఇయర్ నేషనల్ అవార్డు 20 25 తోసత్క రించారు : **ముషీరాబాదీ మేజర్ న్యూస్**

# ఏఎస్ రావు నగర్‌లో అమెరికన్ లేజర్ కంటి ఆసుపత్రి ప్రారంభం



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్ రావు నగర్‌లో అమెరికన్ లేజర్ కంటి ఆసుపత్రి శుక్రవారం ప్రారంభమైంది. నేత్ర వైద్య రంగంలో దార్శనికుడైన డాక్టర్ రమేష్ చంద్ర ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రిని స్థాపించారు.ప్రముఖ తెలుగు నటి అర్చన శాస్త్రి ముఖ్య అతిథిగా హాజరై ఈ ఆసుపత్రిని ప్రారం భించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ రమేష్ చంద్ర మాట్లా డుతూ... ఈ కొత్త కేంద్రం అమెరికన్ కంటి ఆసుపత్రి నెట్‌వర్క్‌లో కీలక మైలు రాయిగా నిలు స్తోం దన్నారు. హైదరాబాద్‌లో ఇది ఏడో ఆసుపత్రి అని చెప్పారు. త్వరలో వనస్థలిపురం, కూకట్ పల్లి, బంజారా హిల్స్, కొం పల్లి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మరిన్ని కేంద్రాలు అందు బాటులోకి రాను న్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి, కర్నూలు, సూళ్లూరుపేటలో కూడా త్వరలో ఆసుపత్రి సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన వెల్లడించారు.




# ఫ్రైడే - డ్రైడే పై విద్యార్థులకు అవగాహన




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎంటమాలజి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిహెచ్ఎంసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రైడే, డ్రై డే కార్యక్రమం పై అవగాహన కల్పించారు. శుక్రవారం హిమాయత్ నగర్ డివిజన్, బాప్టిస్ట్ హై స్కూల్ లో జరిగిన డెంగు అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, డిఎంసి మారుతి దివాకర్ లు పాల్గొని తమ సందేశాన్ని అందించారు. విద్యార్థులు నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. నీటి నిలువతోనే దోమలు ఎక్కువ వ్యాపించి డెంగు, మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు వ్యాపిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటైజేషన్ అంబికా, ఇంచార్జ్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహేష్, సందీప్, శేఖర్, హితేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కర్మ న్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన గత 112 రోజుల హుండీలు శుక్రవారము లావణ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి, దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారిగా హాజరైన వి. ప్రేం కుమార్ రావు, ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి సమక్షంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణువరన్ రెడ్డి, నారాయణ్ దుర్గారెడ్డి, కె. కవిత, ఓరుగంటి నరేష్, కొంద్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, యం. రాజేశ్వరి, ఆలయ అర్చకులు, సిబ్బంది, వాలంటీర్లు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు రూ.55,14,153/-లు ఆదాయము , విదేశీ కరెన్సీ కేనడా డాలరు 10, కువైట్ దీనార్ 1, యు.ఎస్. డాలర్లు 43, శ్రీలంక రూపాయలు 200, కతార్ రియాల్స్, 11, యు.కె. పౌండ్స్ 5, యు.ఏ.ఇ. దిర్హాం 10 భక్తులు స్వామి వారికి సమర్పించుకున్నట్లు ప్రకటించారు.



# రాంబ్రహ్మంనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాంబ్రహ్మం నగర్ లో రూ 8 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ శ్రవణ్, జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మల్కాజి గిరి డివిజన్ సమగ్ర అభివృద్ధికి తన శాయ శక్తులా కృషి చేస్తున్నానని తెలిపారు. గతం లో తాను ఈ కాలనీలో అనేక అభివృద్ధి పను లను చేపట్టానని తెలిపారు. కాలనీ వాసులు తనకు వినతిపత్రం ఇచ్చిన నెల రోజులలోనే రోడ్డు పనులు మొదలైనాయన్నారు. సీసీ రోడ్ పనులలో నాణ్యత పాటించాలని ఆయ న సూచించారు. తాము అడిగిన వెంటనే, తమ కాలనీలో సీసీ రోడ్డు వేయిస్తున్న కార్పొ రేటర్ శ్రవణ్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, బీజేపీ నాయకులు నందుయాదవ్, బాబాన్ సింగ్, జైశ్రీరామ్ వేణు, జైకృష్ణ కాలనీ వాసులు కృష్ణారెడ్డి, లుకస్, నాగేందర్, యశ్వంత్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# విద్యుత్ పోల్ ఏర్పాటు..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :డివిజన్ లోని మాల బస్తి వాసుల ఫిర్యాదు మేరకు, గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ప్రత్యేక చొరవతో మాల బస్తి లో విద్యుత్ తీగలు ఇళ్లకు దగ్గరగా ప్రమాధకరంగా వుండడం తో పాటు బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా వున్న కరెంటు స్థంభాన్ని తొలగించి నూతన సిమెంట్ విద్యుత్ స్థంభాన్ని ఎలక్ట్రికల్ సిబ్బంది ఏర్పాటు చేసారు.కార్పొరేటర్ సూచనల మేరకు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ .వినయ్ కుమార్ ఎలక్ట్రికల్ ఎ.ఈ సంతోష్, బీజేపీ నేతలు మరియు బస్తి వాసులతో కలిసి నూతన పోల్ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మదన్మోహన్,ఆనంద్ రావు, అరుణ్ కుమార్,జ్ఞానేశ్వర్,ప్రశాంత్ మరియు బస్తి వాసులు సునీల్,విజయ్,మల్లేష్,రాజమని, భాను,క్రాంతి,చేతన్‌లి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పాలి : ఎన్.వినయ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దివ్యాంగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్థావించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ కోరారు. గురువారం ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీహెచ్ పీఎస్ అధ్యక్షులు ఎన్.వినయ్ మాట్లాడుతూ..వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళల పెన్షన్స్ పెంపు, గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే మంజూరు చేయించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు పంచాయతీ నుండి పార్ల మెంట్ వరకు రిజర్వేషన్ కల్పించాలని, 5 శాతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయా లని కోరారు.తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్థావించాలని వినయ్, ఎమ్మెల్యే ను కోరారు వినతిపత్రం అందజేసిన వారిలో ఎంఆర్ పిఎస్, ఎం ఎస్ పి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎం ఎస్ పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగ, వికలాంగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి. సురేష్ కుమా ర్, అల్వాల్ వీహెచ్ పిఎస్ అధ్యక్షుడు షేక్ షబానా, కాప్రా అధ్యక్షులు బండారి లక్ష్మి, కె. బి.జయహరి, మధు సూదన్ రెడ్డి, సాయి కు మార్, పవన్, శోభ, రహీముద్దీన్ తదితరులు ఉన్నారు.

సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో..

# నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రి పంపిణి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో నోట్ బుక్స్, ఇతర స్టేషనరీ సామాగ్రిని పంపిణి చేశారు. లాలాపేట్,
పెద్ద ఘడి పాఠశాల కాంపౌండ్ ప్రాంతంలోని ఆశ్రయ హోమ్ కు చెందిన 20 మంది పేద, అనాథ విద్యార్థులకు 100 పొడవైన నోట్ పుస్తకాలు, నీలం మరియు నలుపు పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి దాత శంకుల వీరేశలింగం కుమారుడు శంకుల అఖిల్ పుట్టినరోజు సందర్భంగా రూ 5,000 విరాళంగా అందించారని చెప్పారు. ఈ కార్య క్రమనిర్వహణలో రంగనాథ్, జి.వెంకట్ రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VI ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE RANGA REDDY DISTRICT :
AT: L.B.NAGAR
O.S.No. 531 OF 2025
BETWEEN:
1) K.Nagalakshmi 2) K.Krishna Prakash 3) G.Saritha ... Plaintiffs
AND
The Tahsildar, Saroornagar Mandal Ranga Reddy District & All concerned .. Defendants
To
All concerned .. Defendant No.2
Whereas the above named Plaintiffs filed the above suit against you for declaration has legal heirs of Late K.Sai Bhaskar in respect of all that the part and parcel of all that Plot No.1834 in Survey No.609, admeasuring 300 Sq.yds., or 250.8 Sq.mtrs., Situated at Nadergul Village, Balapur Mandal earlier Hayathnagar Mandal, Ranga Reddy District.The same is stand posted on 07-08-2025 for your appearance at 10-30 A.M before this Hon'ble Court, either in person or through an advocate duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.
// BY ORDER OF THE COURT//
M/s.K.SRINIVASA REDDY
M.DEEPIKA REDDY, Advocates
Flat No.401, Tulip Siri, 16-2-751/55/21,GA-2, SBH Colonies, Gaddiannaram Hyderabad-500060
Counsel for the Plaintiffs

# పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం : ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే సహకరించడంతో సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరు అయిన రూ.21,01,000/- ఇరవై ఒక లక్షల చెక్కును శు క్రవారం వివేకానందనగర్ లో ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, పోతుల రాజేందర్ ,మారెళ్ళ శ్రీనివాస్, బ్రిక్ శ్రీనివాస్, పురెం దర్ రెడ్డి, బలరాం యాదవ్, శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బసంత్ రాజ్,అల్లం మహేష్,వెంకట్ నాయక్,సందీప్ రెడ్డి, శివ సాగర్,పింటు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 3 వందల కోట్లతో సిఎం రోడ్డు విస్తరణ

- ఎల్బీనగర్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి
- మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- ప్రత్యేక నిధులతో డివిజన్‌లో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి
- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : అభివృద్ధిని పక్కనపెట్టి మాటలతో కాలయాపన చేసే ప్రభుత్వం మాది కాదని, ప్రజా సంక్షేమానికి కట్టుబడి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శు క్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి అవగాహన ఉందని, ఆ మేరకు అవసరమయ్యే అభివృద్ధి పనులకు నిధులను సమకూర్చడం జరుగుతుందన్నారు. నా పరిధిలోని లింగోజిగూడ డివిజన్లో ప్రజా అవసరాలను గుర్తించి ప్రత్యేక నిధులతో 90% అభివృద్ధి పనులను పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. రోడ్డు డెవలప్మెంట్ లో భాగంగా ఎల్బీనగర్ నుండి సరూర్నగర్ చెరువు వరకు సీఎం రోడ్డును 300 కోట్ల నిధులతో విస్తరణ చేసే ప్రతిపాదనలు కొనసాగుతున్నాయన్నారు. 100 ఫీట్ల రోడ్డు విస్తరణ కు ప్రజల నుండి వ్యతిరేకత ఉండడంతో ప్రజా మోదంతో ఎన్ని ఫీట్ల వరకు విస్తరణ జరపాలనీ చర్చలు జరుగుతున్నాయన్నారు. శారదా వైన్స్, ఎల్.బి. నగర్ నుండి సరూరునగర్ సరస్సు (ప్రియదర్శిని పార్కు) వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం కొరకు 5.98 కోట్లు, ప్రియదర్శిని పార్కు సమీపంలో సరూరునగర్ సరస్సు వద్ద వంతెన నిర్మాణం కొరకు 5.95 కోట్లు, సరూరునగర్ సరస్సు ప్రధాన బండ్ల బలోపేతం మరియు మరమ్మతుల కొరకు 5.60 కోట్లు, సరూరునగర్ బండ్, గ్రీన్ పార్క్ మరియు తపోవన్ కాలనీ కనెక్టింగ్ బండ్ నిర్మాణం మరియు అందంగా తీర్చిదిద్దడం కొరకు ?4.50 కోట్ల నిధులు స్టాండింగ్ కమిటీలో మంజూరై పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.ఎల్బీనగర్ నుండి సరూర్నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తవుతే ఆ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. డివిజన్లో జరిగే ప్రతి అభివృద్ధికి సంబంధించిన పూర్తి వివరాలను ఆధారాలతో వెల్లడించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి, కరుణ్ కుమార్, శ్రీనాథ్ రావు, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం భక్త సమాజం వారిచే గురుపౌర్ణమి వేడుకలు

- కుప్పా వెంకట జనార్దన శర్మకు సత్కారం, సన్మానం
- ఆకట్టుకున్న రాగం మ్యూజిక్ వారి భక్తి సంగీత విభావరి





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా గురు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కుప్పా వెంకట జనార్దన శర్మ కు సత్కారం, సన్మానం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాగం మ్యూజిక్ అకాడమీ వారి తరుపున శ్రీ మతి పెనుమూడి పద్మజ శిష్య బృందం చేత భక్తి సంగీత కార్యక్రమం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమం అనంతరం జ్యోతి ప్రజ్వలనతో సభా కార్యక్రమం ప్రారంభమై సచివాలయనగర్ కాలనీ అధ్యక్షులు పంగళి సాంబశివరావు, సిహెచ్. మంగపతి రావు, సిరిపుర పు అప్పారావు, కుప్ప శ్రీనివాసశాస్త్రి, పెనుమూడి పద్మ, శ్రీధర్‌రావు ముఖ్య అతిథుల సమక్షంలో వేద పండితులు డాక్టర్ కుప్పా వెంకట జనార్దన శర్మకు సత్కారం చేశారు. గోరింటాకు పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేయడం జరిగింది. రాగా మ్యూజిక్ అకాడమీ శ్రీ మతి పెనుమూడి పదజకు సత్కారం, వారి శిష్యులకు ప్రశంసా పత్రాలు అందేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వనస్థలిపురం భక్త సమాజం తరపున సహకరించిన శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వారికి భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్. వి.ఆర్. కె మూర్తి తెలియజేశారు.

## బీసీల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి నిరూపితమైంది

### కాంగ్రెస్ నేత పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్:బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి మరోసారి నిరూపితమైందని బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మకమని హర్షంవ్యక్తంచేశారు. దీంతో తెలంగాణ జనాభాలో సగానికిపైగా ఉన్న వెనుకబడిన తరగతుల జనాభా అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్దిని మరోసారి చాటుకుందన్నారు. ఎంత జనాభాకు అంత వాటా.. (జితనీ ఆబాదీ.. ఉతనీ హిస్సేదారీ) ఉండాలనే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రకటనను తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొచ్చిందన్నారు. తెలంగాణ క్యాబినెట్ ప్రస్తుతం తీసుకున్న నిర్ణయంతో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని, రాజకీయంగా బీసీలు ముందడుగు వేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ వస్తోందని గర్వాంగా చెప్పకోవడానికి ఇదొక మైలు రాయి అని పులిపాటి రాజేశ్ కుమార్ తెలిపారు.

## శ్రీ మహంకాళి అమ్మ వారి ఆలయంలో ఘనంగా శాకంబరి ఉత్సవాలు





వనస్థలిపురం, మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ హుడా ఓపెన్ ఆడిటోరియం సమీపంలో గల శ్రీ మహంకాళీ అమ్మ ఆలయంలో శాకాంబరి ఉత్సవాలు శుక్రవారం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మ వారిని వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఫౌండర్ చైర్మన్ నీళ్ల అంజన్‌కుమార్ గౌడ్, వీరాస్వామిగౌడ్, గోవర్ధన్‌గుప్తా, అనిల్‌కుమార్, నీళ్ల హరిచరణ్‌గౌడ్, బిక్షపతి, మధుకర్ గౌడ్, కుమార్, నీళ్ల రజినిగౌడ్, శ్రీ దేవి, నాగ రాణి, అనిత, శారద, ప్రధాన అర్చకులు జగన్మోహన్ శర్మ, భక్తులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ః11 వి

## మనసురాబాద్‌లో రోడ్డు సేఫ్టీ డ్రైవ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమం శుక్రవారం డివిజన్ సరస్వతి నగర్ కాలనీలో నిర్వహించారు. గుంతలు పడిన రోడ్లకు సిసి బ్యాచ్ వర్క్ పనులను ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో ఎక్కడైనా సిసి మరియు బిటి రోడ్లకు సంబంధించి గుంతలు ఏర్పడితే వాటిని పునరుద్ధరణకు ప్యాచ్ వర్క్ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు డి ఈ కనకయ్య, ఏఈ స్వప్న, డబ్ల్యూ ఐ సీతారాం, కాలనీవాసులు మురళి గౌడ్, జగన్, సతీష్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



కొంపల్లి, మేజర్‌న్యూస్‌: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి ఎస్ఎంఆర్ గార్డెన్స్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్య కర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీజీ) చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, కో – ఆర్డినేటర్స్ శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, ఏ –పి మిథున్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ జయకేతనం ఎగురవేయాలన్నారు. అందుకు సంబంధించిన పలు సూచనలను కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇంచార్జులు బండి రమేష్, వజ్రేష్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్సీ శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు మొదలు పెట్టండి

### అధికారులకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లోని ఎస్సీ లకు చెందిన శ్మశాన వాటికలో అభివృ ద్ధి పనుల కోసం ప్రారంభానికి నిధులు మం జూరైనందునా, సంబంధిత పనులను వెంట నే ప్రారంభించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అధికారులను ఆదేశిం చారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకుడు వంశీముదిరాజ్ ఆధ్వర్యంలో ఎస్సీ లు వాసు ఎమ్మెల్యేను కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. గత కొన్ని సంవత్సరల నుంచి హనుమాన్ నగర్ ఎస్సీ శ్మశాన వాటిక పాడుపడ్డ స్థితిలో ఉందని, దీనిలో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలోనే ఈ సమస్యను ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్ లదృష్టికి తీసుకు వెళ్ళామని వారు తెలిపారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకా రంతో నిధులు మంజూరైనా, ఈ పనుల ప్రారంభంలో తీవ్ర జాప్యం జరుగుతుందని వారువాపోయారు. దీనికి వెంటనే ఎమ్మెల్యే స్పందించి, సంబంధిత అధికారులను ఆదే శించారు. కాంట్రాక్టర్ కారణంగా జాప్యం జరు గుతోందని,




అతి త్వరలో పనులు ప్రారంభిం చి సమస్యను పరిష్కరిస్తామని అధికారు లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎ స్ నాయకులు ఎండి ఉస్మాన్, మారుతి ప్రసా ద్, దుర్గేష్, స్వామి, జంగయ్య, షఫీనగర్ బస్తీ వాసులు సిలుముల కిరణ్ కుమార్, విజయ లక్ష్మి, పింటూ,లక్ష్మి, విజయ్,సరస్వతి,లలిత, రాజమణి, ప్రవీణ్, కృష్ణ, సంగీత, శివమ్మ, విజ యలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అణగారిన వర్గాల కోసం మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ నిర్వహిస్తున్న ఉద్యమంలో న్యాయం ఉందనడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ పురస్కారమే సాక్ష్యమని ఆల్ ఇండియా ఆరెకటిక సంఘం సంరక్షక్ జాతీయ కార్యదర్శి నితికర్ ప్రేమ్ లాల్ జి అన్నారు. తెలంగాణ ఆరెకటిక సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇటీవల పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగను గురువారం అంబర్పేట్ లోని తన నివాసంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రేమ్ లాల్ జి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగల పోరాటం మాత్రమే కాదని,న్యాయం కోసం సాగిన మహత్తర ప్రజాస్వామ్య ఉద్యమం అని అన్నారు. మాదిగలకు ఎస్సీ వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ చేసిన పోరు చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు.తెలంగాణ ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల పుష్పరాజ్ జీ మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు చెందిన హృద్రోగ బాధిత పిల్లలను ఆదుకోవాలంటూ పిల్లలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి విజయం సాధించారని తెలిపారు. దివ్యాంగుల కోసం 2007లో నిజాం కళాశాల మైదానంలో మహా గర్జన, ర్యాలీని నిర్వహించినందుకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. వృద్ధులు, వితంతుల తరపున మందకృష్ణ మాదిగ ఉద్యమాలను నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. భారత రాష్ట్రపతి చేతులమీదుగా అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు, బిరుదు తో సన్మానించారని 30 ఏళ్లకు పైగా పోరాటం చేసి సాధించిన ఘనత అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రజలు, ప్రజాస్వామ్యం వాదులు సహకారం మరువలేనిదని మందకృష్ణ ఉదాహరణలతో వివరించారు. నా సేవలను గుర్తించి నన్ను సన్మానించినందుకు తెలంగాణ ఆరెకటిక సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి చ్చుంద సూర్య, కె జానకిరామ్, డి డెక్వాడ్ ప్రకాష్ జనరల్ సెక్రెటరీ, శ్రీ.ఎం గన్ శామ్, శ్రీ జి శివానంద, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ శ్రీ జి వేణు గోపాల్ ముదిరాజ్ లు శ్రీ మందకృష్ణ మాదిగను శాలువా పూలమాలతో సన్మానించి అభినందించారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా తప్పదు

-కాప్రా సానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్

-కుషాయిగూడలోని పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీ

-12 దుకాణాలకు రూ 60 వేల ఫెనాల్టీ



కాప్రా, మేజర్ న్యూస్: ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగులు, పేపర్ బ్యాగులు, బట్ట బ్యాగులు, వెదురు వస్తువులను వాడాలని కాప్రా సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ సూచించారు. శుక్రవారం ఆయన కుషాయిగూడలోని పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో 120 మైక్రాలలోపు ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న 12 దుకాణాలను గుర్తించి, వారి వద్ద నుంచి కవర్లను స్వాధీన పరుచుకుని షాప్ లవారికి మొత్తం 60 వేల రూపాయల పెనాల్టీలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం ఉన్నందున వీటి వాడకాన్ని తగ్గించుకోవాలని ఆయన సూచించారు. 120 మైక్రాన్ల లోపు విక్రయించే దుకాణదారులకు రూ 5000 నుండి ఒక లక్ష రూపాయల వరకు పెనాల్టీ విధించను న్నట్లు ఆయన తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో సానిటరీ జవాన్ రాజన్, సుధీర్, అశోక్, రామకృష్ణ, ఎస్ ఎఫ్ ఏ లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాదులో మిశ్రమ, స్టీల్ నిర్మాణాలపై రెండు రోజుల జాతీయ సదస్సు



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (ఇండియా) హైదరాబాద్ సెంటర్ ఆధ్వర్యంలో 'తదుపరి తరం హైరైజ్ భవనాలు %-% మిశ్రమ మరియు స్టీల్ నిర్మాణాలలో పురోగతి' అంశంపై జూలై 11, 12 తేదీల్లో గచ్చిబౌలిలోని ఈఎస్‌సిఐ క్యాంపస్‌లోని సెంటెనరీ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు పరిశ్రమల శాఖల గౌరవ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి.ఇ (సివిల్) అయిన విష్ణువర్ధన్ సుంకరి, నవ్ని పోస్ట్ టెన్షనింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పోస్ట్ టెన్షనింగ్ డిజైన్ మరియు అమలులో విశేష అనుభవం కలిగి ఉందని తెలిపారు. నిపుణుల బృందం, విస్తృత ఫీల్డ్ అనుభవంతో సంస్థ దేశంలో వేగంగా ఎదుగుతోందని, ఇప్పటికే 12 మిలియన్ చదరపు అడుగులకు పైగా పీటీ స్లాబ్ నిర్మాణం చేపట్టగా, అందులో 7 మిలియన్లు పూర్తి చేసి, 5 మిలియన్లు నిర్మాణంలో కొనసాగుతోందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో సంస్థ కార్యకలాపాలు విస్తరిస్తూ విలువ ఆధారిత ఇంజనీరింగ్ పరిష్కారాలపై దృష్టి సారించి, జాతీయ స్థాయిలో విస్తరణకు సిద్ధమవుతోందని చెప్పారు.

## పారిశుద్ధ్య సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : కార్పొరేటర్ స్వర్ణరాజ్



కాప్రా, మేజర్ న్యూస్: నిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పని చేస్తున్న పారిశు ద్ధ్య సిబ్బంది తమ ఆరోగ్యం విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాప్రా డివిజన్‌కార్పొరేటర్ స్వర్ణ రాజ్ అన్నా రు. జిహెచ్ఎంసీ ఆధ్వర్యంలో శుక్రవారం సైనిక్ పురి వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోకాప్రా సర్కిల్ పారిశుద్ధ్య విభాగం కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ ను కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్ జగన్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణ రాజ్ మాట్లాడుతూ...నిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది తమ ఆరోగ్యం విషయమై జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. అన్ని కాలాల్లో వారికి ఉపయోగ పడే విధంగా ఈ కిట్ లో సబ్బులు, నూనె, శానిటైజర్, మాస్కులు, టోపీలు, గ్లౌజులు, బూట్లు( షూస్) తదితర వస్తువులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కావాలి..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సువర్ణ భారతీ గో శాల లో ఈ రోజు ప్రముఖ అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు పులిపాక సంజయ్ ను సన్మానించిన తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి. సమాజానికి విశేష సేవలు అందిస్తున్న సామాజిక వేత్త గురు నాథ్ కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. గత కొన్ని నెలలుగా ప్రపంచం లోని కొన్ని దేశాల మధ్య అంతరం పెరిగి యుద్ధాలుగా మారుతున్న తరుణం లో పులి పాక సంజయ్ గారి తో తత్వం చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన చిట్ చాట్ లో సంజయ్ గారు వాటికి తగిన కారణాలను వ్యక్త పరిచారు.

# రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు నిద్రపోవద్దు

## రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42% రిజర్వేషన్లు అమల్లోకి వచ్చేంతవరకు నిద్రపోవద్దని, పోరాటాలు ఆపొద్దని గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ , ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం నేతలు గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ అధ్యక్షతన వివిధ బీసీ కుల సంఘాల నేతల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తో కలిసి అంబాల నారాయణ గౌడ్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రత్యేక ఆర్డినెన్స్ తో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూనే , అమలయ్యే వరకు తమ పోరాటాలు ఆగవని అన్నారు. అగ్రకులాలు రిజర్వేషన్లపై కోర్టుకు వెళ్లినా, ఎదుర్కొనే విధానంపై కుల సంఘాలు, మేధావులతో కమిటీ ఏర్పాటు చేయాలని హితోపదేశం చేశారు. ఈ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో పెట్టాలనేది మేధావుల వాదనని వివరించారు. అసెంబ్లీలో తీర్మానం, ఢిల్లీలో ధర్నా ,ఆర్డినెన్స్ వంటివి కాంగ్రెస్ ప్రభుత్వ నిజాయితీని తెలుపుతున్నాయని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిజర్వేషన్ అమలు కోసం త్రిముఖ వ్యూహాన్ని అవలంబించాలని కోరారు. ఈ రిజర్వేషన్లతో భవిష్యత్ తరాల బీసీలు చట్టసభల్లో ప్రవేశించేందుకు దిక్సూచి లా ఉపయోగపడుతుందని అన్నారు. రాజకీయాల్లోనే కాకుండా విద్య, వైద్యం, ఉద్యోగ రంగాల్లో సైతం రిజర్వేషన్ల అమలకు బీసీలంతా పోరాటాలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# టీజీపీసీబీలో అంతర్జాతీయ జనాభా దినోత్సవం




అమీర్ పేట,మేజర్ న్యూస్: అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా సనత్ నగర్ లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో (టీజీపీసీబీ) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,కేజీ రెడ్డి కాలేజ్,గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్,అవినాష్ కాలేజ్‌ల నుంచి మొత్తం 61 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో భాగంగా డాక్టర్ డబ్ల్యూ.జి. ప్రసన్న కుమార్ జనాభా సిద్ధాంతాలపై విస్తృతంగా ప్రసంగించారు. అనంతరం టీజీపీసీబీ పర్యావరణ విద్యా ప్రాజెక్ట్ అధికారి బి. నాగేశ్వరరావు ఈ దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ అవగాహన అవసరాన్ని ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. చర్చలో భాగంగా ప్రపంచంలో అత్యధిక జనాభా



కలిగిన దేశాలైన భారత్ (1.44 బిలియన్), చైనా (1.42 బిలియన్), అమెరికా (347 మిలియన్),ఇండోనేసియా (280 మిలియన్),పాకిస్తాన్ (242 మిలియన్),నైజీరియా (234 మిలియన్) వంటి దేశాల ప్రస్తుత జనాభా వివరాలపై చర్చించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో జనాభా పెరుగుదల, దాని ప్రభావాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో సహాయపడిందని విద్యార్థులు తెలిపారు.

## సంత్ శ్రీ ఆసారాంజీ బాపూ ఆశ్రమంలో భక్తిశ్రద్ధల మధ్య గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శంషాబాద్‌లోని సంత్‌శ్రీ ఆసారాంజీ బాపూ ఆశ్రమంలో గురువారం గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలమధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉదయం 10.30 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో గురు పూర్ణిమ వేడుకలు ప్రారంభం అయ్యాయి. అనంతరం గురు ప్రార్థన,సామూహిక శ్రీఆసారామయణ్ పఠనం,వీడియో సత్సంగంను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జంట నగరాలతోపాటు శివారు ప్రాంతాలనుంచికూడ వందల సంఖ్యలో భక్తులు భారీగా ఆశ్రమానికి తరలివచ్చి,మొదట శ్రీలీలా షా బడ బాద్‌షా పీపల్ చెట్టువద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించి,అనంతరం వ్యాస పీఠంవద్దకు వచ్చి, శ్రీఆసారాంజీ బాపూ చిత్రపటానికి ప్రత్యేకంగా భక్తులు పూజలు నిర్వహించి, గురు దక్షిణను సమర్పించుకున్నారు. అనంతరం బాపూజీ పాదుకా సేవ కార్యక్రమం జరిగింది. అనంతరం బాలసంస్కార్ బాలికలచే ప్రత్యేకంగా నాట్య ప్రదర్శన కార్యక్రమం భక్తులందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ సంచాలకులు శరద్ భాయ్ ఏడాదిపాటు ఆశ్రమం తరపున చేపట్టిన పలు కార్యక్రమాల వివరాలను భక్తులందరికి వివరించారు. చివరగా సామూహిక హారతి కార్యక్రమం నిర్వహించారు.

## రోడ్డు రవాణా సంస్థ బిసి ఉద్యోగుల సంఘం సికింద్రాబాద్ రీజినల్ గౌరవ నూతన అధ్యక్షునిగా సాదం బాలరాజ్ యాదవ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: జూబ్లీ బస్సు డిపోలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంఘం సమావేశంలో సికింద్రాబాద్ రీజినల్ గౌరవ అధ్యక్షులుగా సాధం బాలరాజ్ యాదవ్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీ లో బీసీ ఉద్యోగులతో పాటు, కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నిరంజన్, గ్రేటర్ హైదరాబాద్ జోనల్ గౌరవ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, రేణుక, సృజన, పాండు రవీందర్, పవన్ యాదవ్, కృష్ణ, మహేష్‌లతో పాటు వివిధ డిపోలీనుండి ఉద్యోగులు పాల్గొన్నారు.




## రసాయన శాస్త్రంలో మోహన్ పాశంకు పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మోహన్ పాశం డాక్టరేట్ కు అర్హత సాధించారు. హెచ్పిసిఎల్, ఎల్ ఎమ్ ఎస్ పద్ధతులను ఉపయోగించి మెంటెలుకాస్ట్ సోడియం, ప్రొప్రానోలోల్, ఫ్లెకనైడ్ లోని మలినాలను అంచనా వేయడానికి విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణలపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. మోహన్ అధ్యయనం మూడు కీలకమైన ఔషధాలపై దృష్టి సారించిందన్నారు. అధునాతన క్రోమాటోగ్రాఫిక్ పద్ధతులను ఉపయోగించి, పరిశోధన ఫాస్ఫేట్ లేదా అమ్మోనియం ఫార్మేట్ బఫర్ల ప్రవణత మిశ్రమాలు, అసిటోనిట్రైల్, మిథనాల్, ఐసోప్రొఫైల్ ఆల్కహాల్ వంటి సేంద్రీయ ద్రావకాలతో సీ18 నిలువు వరుసలను ఉపయోగించినట్టు వివరించారు. అభివృద్ధి చేసిన పద్ధుతులు ఆమ్ల, ప్రాథమిక, ఆక్సీకరణ, ఉష్ణ, ఫోటోలైటిక్ పరిస్థితులలో సమగ్ర ఒత్తిడి పరీక్ష ద్వారా స్థిరత్వాన్ని సూచించేవిగా నిర్ధారించారన్నారు. ప్రతి విశ్లేషణాత్మక పద్ధతి నిర్ధిష్టత, పరమాణ పరిమితులు,సరళత, ఖచ్చితత్వం, దృఢత్వం కోసం కఠినంగా ధృవీకరించినట్టు తెలియజేశారు. మోహన్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్ల ను ఆర్డినెన్స్ తో అమలయ్యేలా చూస్తామని క్యాబినెట్లో నిర్ణయించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఇతర బీసీ నేతలు పాల్గొన్నారు

## జనాభాకు అనుగుణంగా వనరులు కల్పిస్తే అభివృద్ధి సాధ్యం

### - హయత్ నగర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు




హయత్ నగర్, మేజర్ న్యూస్: జనాభాకు అనుగుణంగా వనరులు కల్పిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు అన్నారు. శుక్రవారం ప్రపంచం జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని అర్థశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ జనాభా 823 కోట్లకు చేరిందని, భారతదేశ జనాభా 146 కోట్లకు చేరి, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలిచిందన్నారు. ఇది ఒక రకంగా అభివృద్ధికి ఆటంకం అయినా, మరో విధంగా వరమని చెప్పారు. పెరుగుతున్న జనాభాకు నువ్వు లాగా వనరులు కల్పిస్తే తద్వారా అభివృద్ధి సాధించవచ్చు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలేజ్ వైస్ ప్రిన్సిపల్, అర్థశాస్త్ర విభాగాధిపతి ఇందిరా, అకాడమిక్

## మినీ ట్యాంక్ ఆధునీకరణకు రూ 1.5 కోట్ల నిధులు మంజూరు : కార్పొరేటర్ శ్రావణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్నికాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించ డమే తన ధ్యేయమని కార్పొరేటర్ శ్రావణ్ తెలిపారు. శుక్రవారం ఆయన, ఓల్డ్ మల్కా జిగిరి, సర్దార్ పటేల్ నగర్ లలో సీసీ రోడ్ల (ప్యాచ్ వర్క్) పనులకు భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో సీసీ రోడ్లు, నాలా (డ్రైనేజీ) పనులు, అలాగే పెద్ద ఎత్తున ప్యాచ్ వర్క్‌లు చేపడుతున్నామన్నారు. సఫి ల్ గూడ లేక్ పార్కులో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఉపయోగించే మినీ ట్యాంక్ (బేబీ పాండ్) ఆధునీకరణకు దాదాపు రూ 1.5 కోట్ల నిధులు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఈ నిధులతో మినీ ట్యాంక్‌ను ఆధునీకరించి, భక్తులకు నిమజ్జన సమయం లో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ నవీన్, వాటర్స్ వర్క్స్ ఏఈ తేజస్విని, రమేష్, నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ, రవి, సునీల్ యాదవ్, జైకృష్ణ, ధర్మతేజ,బాబు రావు, శంకర్, సాయి,శివ, మహేందర్, శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కోరారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన 5వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ ను, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ లను కలిసి కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. ప్రధా నంగా శివసాయినగర్ కాలనీ నుండి కుషాయిగూడ డి మార్ట్ వరకు మొదటి విడత బాక్స్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేసి, రెండవ విడత డి మార్ట్ నుండి సాయి నగర్, కృష్ణారెడ్డి నగర్ వరకూ పనులు వెంటనే ప్రారంభిం చాలని కోరారు. అలాగే కుషాయిగూడ, నాగార్జున కాలనీ, ఇందిరానగర్ పెద్ద చెర్లపల్లి, చిన్న చర్లపల్లి, పూకట్ నగర్, భరత్ నగర్, కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. చర్లపల్లి డివిజన్‌లో కొనసాగుతున్న శ్మశానవాటిక నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ 15వ ఇన్వెస్టిచర్ వేడుకలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ 2025 – 26 ఏడాదికి గాను తన 15వ ఇన్వెస్టిచర్ వేడుకను అత్యంత వైభవంగా శుక్రవారం నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత భావం పెంపొందించడంలో తమ 15 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా ఈ వేడుకలను విశిష్టఘుట్టంగా నిర్వహించినట్లు యాజమాన్యం తెలిపారు. గార్డాఫ్ ఆనర్ తో ప్రారంభమైన ఈ వేడుకలు మిస్ జయ పరిచయంతో సాగాయి. డీన్ మిస్ జి రామాంజుల స్వాగత సందేశం ఇవ్వగా, స్కూల్ క్వాయర్ మరియు డాన్స్ ట్రూప్ అందించిన స్వాగత గీతం, నృత్యాలు, మార్చి ఫాస్ట్ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన బ్యాడ్జింగు కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ మేజర్ జనరల్ డాక్టర్ ఏ వి కె మోహన్ ఇతర అతిథులతో కలిసి నూతన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు బ్యాడ్జిస్ ను అలంకరించారు. అనంతరం జరిగిన ఓత్ టేకింగ్ వేడుకల్లో మేజర్ మోహన్ విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అతిథులు, విద్యార్థులు స్కూల్ ఫ్లాగ్ ఆవిష్కరణ జరిపి గౌరవ వందనం అందజేశారు. ఎస్ ఎస్ సి మరియు సి బి ఎస్ సి కి చెందిన హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్ తమ కృతజ్ఞతలు తెలుపుతూ తమ బాధ్యతల పట్ల నిబద్ధతను ప్రకటించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మిస్ ప్రార్ధన మణికొండ మాట్లాడుతూ.. విద్యార్థుల నైతిక విలువలు, బాధ్యత మరియు అత్యుత్తమత కోసం దీపా దానం చేయాలని చెప్పారు. మిస్టర్ అండ్ మిస్సెస్ జనార్ధన రావు చేతుల మీదుగా ఈ వేడుకల్లో గురువులను సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మిస్టర్ వంశీధర్ కాళిదాసు ఈ సందర్భంగా విద్యార్థులకు గణితం పై ప్రేరణాత్మక సందేశం అందించారు.

# బిలాంగ్ యూఏఈలో ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలోని నాన్–రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్ఆర్ఐలు) కోసం ప్రత్యేకంగా నిర్మించిన తొలి ఫిన్టెక్ యాప్ ‘బిలాంగ్’ గురువారం యూఏఈలో తన అధికారిక ప్రారంభాన్ని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఎన్ఆర్ఐ జనాభాలో సుమారు 22% ఉన్న యూఏఈ, ఎన్ఆర్ఐల యొక్క అతిపెద్ద కేంద్రాల్లో ఒకటి. అలాగే, పూర్తిగా తిరిగి పంపించుకునే అవకాశాన్ని అందిస్తాయి. ఇందులో రిలెంట్లెస్ వెంచర్స్ మరియు ప్రముఖ ఏంజెల్ ఇన్వెస్టర్లు ం అభిరాజ్ సింగ్ భల్, వరుణ్ ఖైతాన్ (అర్బన్ కంపెనీ), అక్షంత్ గోయల్ (జొమాటో), వరుణ్ అలఘ్ (మామాఎర్త్), వినీత్ సేథి (పేయూ), అదిత్య శర్మ (మెకిన్సీ) ం పాల్గొన్నారు. బిలాంగ్, ఎన్ఆర్ఐలు భారతదేశంలో పెట్టుబడులు చేయడంలో ఎదుర్కొనే ప్రధాన సమస్యలను పరిష్కరించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

గిఫ్ట సిటీలో లైసెన్స్‌ను పొందిన బిలాంగ్, ఈ సమస్యలకు పరిష్కారం చూపిస్తూ, ఎన్ఆర్ఐలకు పెట్టుబడి మార్గాలను సులభతరం చేస్తుంది. ప్రారంభంలో యూఎస్డీ ఫిక్స్డ్ డిపాజిట్లను అందించిన బిలాంగ్, త్వరలో మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, ఇన్సూరెన్స్, కార్డులు వంటి ఇతర ఆర్థిక ఉత్పత్తులను కూడా జోడించనుంది. ఇవి ఎన్ఆర్ఐలకు మరింత లాభదాయకమైన పెట్టుబడులు, లావాదేవీ ఎంపికలు అందించగలవు. సీఈఓ అంకుర్ చౌధరి మాట్లాడుతూ భారతదేశం నుండి దూరంగా ఉండటం తనదైన సవాళ్లను తెస్తుంది ం సంక్లిష్ట క్రాస్–బోర్డర్ బ్యాంకింగ్ నుండి రిమోట్గా పెట్టుబడులను నిర్వహించడం వరకూ.



ప్రతి ఎన్ఆర్ఐ కఠిన శ్రమతో ప్రపంచ గుర్తింపును పొందాడు. కానీ ఆర్థిక సేవలు ఈ వేగానికి తగ్గట్టు అభివృద్ధి చెందలేదు. గిఫ్ట్ సిటీ ద్వారా యూఎస్డీ ఫిక్స్డ్ డిపాజిట్లకు సులభమైన, సురక్షితమైన యాక్సెస్తో ప్రారంభించి, గ్లోబల్ ఇండియన్స్ కోసం విశ్వసనీయ ఆర్థిక గృహంగా బిలాంగ్ను నిర్మిస్తున్నాం. ఎన్ఆర్ఐల కోసం భారతదేశాన్ని సులభతరం చేయడం మా దృష్టి.”

## లబ్ధిదారులకు ‘సీఎంఆర్ఎఫ్’ చెక్‌లు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ డివిజన్ లకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూ రైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. గౌతంనగర్ డివిజన్ సతీష్ రూ 60000, రమేష్ బాబు రూ 45000, కాజా పాషా, రూ 27,000, జగన్నాథం రూ 24,000, స్వామి రూ 12,000, నేరేడ్ మెట్ డివిజన్ కీ చెందిన లబ్ధిదారులు వరుసగా సత్యనారాయణ రూ 60,000 వెంకట సాయి మోహిత్ రూ 52,500, నర్మదా రూ 60000, నీరజ రూ 14,500, లక్ష్మీనారాయణ రెడ్డి రూ 60000, గాయత్రి రూ 25,500, వినాయక్ నగర్ డివిజన్ కి చెందిన రుచిత 21000 రేఖ 13000 మంజూరైనాయి. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరుశురాంరెడ్డి, రావుల అంజయ్య,జేఏసీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఉల్ఫత్ నగర్ మజీద్ లైన్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గత 20 ఏళ్ళుగా తమ కాలనీ లో రోడ్ సమస్య పెండింగ్ లో ఉందని, చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఉల్ఫత్ నగర్ కాలనీ అధ్యక్షుడు, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి హబీబుద్దీన్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనికి ఆయన సాను కూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సాధిక్, మహ్మద్ షరీఫ్, అక్బర్ బాషా, మారు తీ ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఆరు వేలు ఆర్థిక సహాయం అందజేత



కాప్రా, మేజర్ న్యూస్:కాప్రా డివిజన్ కు చెందిన కైసర్ అనారోగ్యంతో బాధపడుతూ గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గోగికార్ శివకుమార్ నేతృత్వంలోని శివన్న భరోసా సేవా బృందం శుక్రవారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి రూ 6,000 ఆర్థిక సహాయం అందించారు.సందర్భంగా గోగికార్ శివ కుమార్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంతో శివన్న భరోసా సేవా కార్యక్రమాన్నిప్రారంభించి తమ వంతు సేవలందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, నర్సింగ్, గంగారెడ్డి పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్ పరిధి లోని వెంకటేశ్వర నగర్ కాలనీలో చేపట్టిన అభి వృద్ధి పనులను శుక్రవారం బీఆర్ఎస్ నాయ కులు పరిశీలిం చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ ఎస్ నాయ కులు భాగ్యానందరావు, అమీనుద్దీన్, సత్త య్య, ఆది నారాయణ,గౌలీకర్ దినేష్, జనార్ద న్ రెడ్డి, నవాబ్, నాయక్, కాలనీ వాసులు రాధా కృష్ణ, బాపిరాజు, మూర్తి, సుధాకర్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.–మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని శిల్పా గార్డెన్స్ లో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతితో,చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ తో, యూబీ డి అధికారులతో, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వన మహోత్సవాన్ని చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవర్సిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత, మేనేజర్ యూసుఫ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యూబీ డి సూపెర్వైసోర్ గోపాల్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజరర్ గణేష్, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, మెంబర్స్ రామ్ కిషోర్, సురేష్, యూ.ర్ రావు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా కార్పొరేటర్ సామల హేమ మార్కండేయ నగర్‌లోని బ్లాక్ పార్క్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి కనీసం ఒక చెట్టైనా నాటి, దాన్ని పెంచితే భవిష్యత్తు తరాలకు శుభమైన పర్యావరణాన్ని అందించగలుగుతాం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణనే నేటి అత్యవసరం అంటున్న ఈ కాలంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పచ్చదనం పెంచేందుకు ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ కుమార్, సర్కిల్ మేనేజర్ మహేశ్వరి, సూపర్‌వైజర్ సురేష్, నాయకులు కరాటే రాజు, కృష్ణ ముదిరాజ్, లలిత, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన శరణ్య శ్రీనిధి కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11: చక్కని సంగీతంలో చిక్కని సాహిత్యాన్ని పొదిగి తీర్చిదిద్దిన భక్తి కీర్తనల్లోని భావాలకు అనుగుణంగా యువనర్తకి శరణ్య శ్రీనిధి పాలకోడేటి సంప్రదాయంలో నర్తించి అరంగేట్ర ప్రదర్శన చేశారు. శుక్రవారం రవీంద్రభారతిలో నాట్య గురువు ఆశా నాయుడు, తల్లిదండ్రులు నీలిమ, శశి పాలకోడేటి పర్యవేక్షణలో నర్తకి తొలి ప్రదర్శన ఇచ్చి మెప్పించింది. పెన్సిల్వేనియాలో జన్మించిన శరణ్య తెలుగు సంస్కృతి సాంప్రదాయాలపై మక్కువతో కూచిపూడి రంగంలో రాణించడం అభినందనీయమన్నారు. శరణ్య ఒక నటిగానే కాకుండా నృత్య వ్యవస్థాపకురాలు, విద్యావేత్తగా, సమాజ సేవలో రాణిస్తున్నారని తెలిపారు. కాలిఫోర్నియాలో ఆమె తన ఆత్మను రూపొందించిన పవిత్ర కళను పంచుకుంటూ.. యువ ఆశావాదులకు కూచిపూడి నేర్పుతుందన్నారు. శరణ్య ప్రతిభ లాస్ ఏంజిల్స్ కౌంటీ మేయర్ నుండి ఆమె గౌరవాలను, డాన్స్ సర్టిఫికేషన్ తో పాటు ప్రతిష్టాత్మక జాతీయ పోటీలలో విజయాలను సంపాదించిందన్నారు. మిస్ టీన్ తానా 2023 కిరీటాన్ని పొందిన ఆమె ప్రశంసలు కోసం కాకుండా సేవ చేయడానికి నృత్యం చేస్తుందని తెలిపారు. విదేశాలలో భారతీయ శాస్త్రీయ కళలను పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి ఆమె చేసిన కృషిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విద్యాపరమైన ఆశయాన్ని మాత్రమే కాకుండా, కూచిపూడి కళలను



ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందన్నారు. ముందుగా శరణ్య గణేశ పంచరత్నం, ఆనందతాండవం, నీలమేఘ శరీర, భామాకలాపం వంటి అంశాలు ఆసక్తికరంగా ప్రదర్శించి ఆమె ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

# హైటెన్షన్ వైర్ల తొలంగింపుకు కృషి చేస్తాము



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. శ్రీరాంనగర్ తదితర బస్తీల ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్య హైటెన్షన్ వైర్లు వాటిని సాధ్యమైనంత త్వరలో తొలగించడానికి కృషి చేస్తానని ఏఐసీసి జాతీయ సమన్వయకర్త, కాంగ్రెస్ పార్టీ ఇండియన్ ఉపాధ్యక్ష్యులు నుమాన్ మొహమ్మద్ భరోసా ఇచ్చారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు గురువారం హైటెన్షన్ లైన్ వెల్తున్న ప్రాంతాలను నుమాన్ మొహమ్మద్ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్ దగ్గరలో ఉన్న నివాసాల్లో అనేక మంది మృత్యు బారిన పడడంతో పాటు తరుచూ ప్రమాద ఘటనలతో ఆందోళన చెందుతున్నారు. వీరి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ శాఖా మంత్రి బట్టి విక్రమార్క అలాగే విద్యుత్ శాఖ సీఎండి ముషరఫ్ ఫారుఖీ దృష్టికి తీసుకవెళ్ళి హైటెన్షన్ వైర్లను ఇక్కడ నుండి తొలగించే విధంగా కృషి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శుక్ర వారం గోపాల్ నగర్ కమ్యూనిటి హాల్ లో స్థానిక కార్పొరేట ర్ మేకల సునీత రాముయాదవ్ చేతుల మీదుగా 11 రకాల వస్తువు లతో కూడిన రక్షణ కిట్లను పంపిణీ చేశారు. మహిళా సిబ్బందికి మరో వారం రోజుల్లో అందజేస్తా మని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కుడు బైరు అనిల్, శానిటే షన్ జవాన్లు అలీ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులు దేవుని ప్రతిరూపాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దివ్యాంగులు భగవంతుని ప్రతిరూపాలని వారు అపారమైన ప్రతిభ కలిగి ఉంటారని మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ అన్నారు. ఈ రోజు దివ్యాంగుల కోసం భారత ప్రభుత్వం నరేంద్రమోడీ నాయకత్వంలో కిషన్‌రెడ్డి సారథ్యంలో సికింద్రాబాద్ నియజకవర్గం సీతాఫలమండి బిఎన్‌ఆర్ గార్డెన్‌లో దివ్యాంగుల పరికరాల ఎంపిక కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో భరత్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగులకు మొదటి నుండి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంతో సహకారాలు అందించారని వీరి హక్కుల కోసం ఢిల్లీలో పోరాటం చేశారని భరత్ గౌడ్ తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు దివ్యాంగులకి నేరుగా కిషన్ రెడ్డి అందించే వారని భరత్ గౌడ్ తెలిపారు. దివ్యాంగుల కోసం నిరంతరం భారతీయ జనతా పార్టీ ముందుంటుందని అన్నారు. దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం వారి బాగోగులు కోసం మేము ఎప్పుడు సిద్ధమని కంటెస్టెడ్ బీజేపీ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. వారికి అవసరమైన పరికరాల ఎంపిక కార్యక్రమంలో సహకరించిన సిబ్బందికి, పార్టీ నాయకులకు మేకల సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు. వారికి ఈ అవసరం ఉన్న ఎల్లవేళల సేవలందిస్తామని మేకల సారంగపాణి అన్నారు. దివ్యాంగుల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొల్లి నాగేశ్వర రావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, వెంకటేష్ గౌడ్, ప్రభు గుప్తా, రమేష్, శారద, మేకల కీర్తి హర్ష కిరణ్, డివిజన్ అధ్యక్షులు ఈ.వీ. నరేష్, సౌందర్య, శ్రీదేవి, మమత, యాదమ్మ, అజయ్ నాయుడు, బిక్షపతి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఎనిమిదేళ్ల నిర్వి ప్రద్యుమ్నా అసాధారణ ప్రతిభ



కొండాపూర్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో ఎనిమిదేళ్ల నిర్వి ప్రద్యుమ్నా చూపించిన ప్రతిభకి చదరంగప్రేమికులు, సాధారణ ప్రజలు కూడా ఆశ్చర్యపోతున్నారు. అశోక వన్ మాల్‌లో రాయ్ చదరంగ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ చిన్నది ఒకేసారి రెండు ప్రపంచ రికార్డులను అటెండ్ చేసింది. మొదటగా, 50కి పైగా చదరంగ బోర్డులపై 50కి పైగా ఓపెనింగ్ ట్రాప్స్‌ను అత్యల్పంగా 30 నిమిషాల వ్యవధిలో ప్రదర్శించి తనలోని ప్రతిభను చాటిచెప్పింది. ప్రతి బోర్డుపై ఆమె చూపించిన ట్రాప్‌కి స్పష్టత, వేగం, లాజికల్ అర్థం ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అంతేకాకుండా, రెండవ ప్రపంచ రికార్డులో, నిర్వి 195 దేశాల అధికారిక కరెన్సీలను కేవలం 4 నిమిషాల 26 సెకండ్లలో గుర్తించి వాటి పేర్లను చెప్పడం ద్వారా తన మేధస్సు, జ్ఞాపకశక్తి, మనోధైర్యాన్ని నిరూపించింది. ఒక్కొక్క ఫ్లాష్‌కార్డ్ చూపించగానే కరెన్సీ పేరు చెప్పడం, దేశం చెప్పడం చూసి కార్యక్రమానికి వచ్చిన వారంతా చప్పట్లు కొడుతూ అభినందనలు తెలిపారు. ఈ రెండు ప్రతిభలు నిర్వి సాధించడం ద్వారా చిన్న వయసులోనే చదరంగంలోనూ, ప్రపంచ జ్ఞానంలోనూ తన స్థానాన్ని చూపించగలదని నిరూపించింది. ఈ కార్యక్రమానికి హాజరైన జాతీయ సీనియర్ చదరంగ అర్బిటర్ ఉజ్వల్ చౌహాన్ ఆమె చేసిన రెండు రికార్డులను ధ్రువీకరించి, సంబంధిత వివరాలను లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపారు. రాయ్ చదరంగ అకాడమీ వ్యవస్థాపకుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నిర్వి మొదటి రోజు నుంచే చదరంగం పై అద్భుతమైన ఆసక్తి కనబరిచిందని, ఏ విషయాన్ని అయినా ఎంతో వేగంగా గ్రహించగలగడం, పద్ధతిగా ఆలోచించడం ఆమె ప్రత్యేకత అని తెలిపారు. తక్కువ వయసులోనే ఇంతటి స్థాయి ప్రతిభను చూపిన విద్యార్థిని తనకు గర్వకారణమని చెప్పారు. నిర్వి తల్లి డా. శ్వేత (ఐ క్షణా ఐ హాస్పిటల్ స్థాపకురాలు, నేత్రవిశేష నిపుణురాలు), తండ్రి బజ్జూరి ప్రద్యుమ్నా (వివెన్ ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ స్థాపకుడు) మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే ఆమెకు లాజికల్ థింకింగ్, జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉందని, చదరంగం పరిచయం చేసిన తర్వాత ఆ శక్తి మరింత పెరిగిందని, ఈ విజయాలు తమ కుటుంబానికి గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమం చూసిన మరెన్నో పిల్లలు చదరంగం, ప్రపంచ విజ్ఞానం వైపు ఆకర్షితులై ప్రేరణ పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.నిర్వికి లభిస్తున్న ఈ గుర్తింపుతో 2025 సెప్టెంబర్‌లో బ్రిటిష్ పార్లమెంట్‌లో ప్రత్యేక సత్కారం జరగనుందని, ఇది చాలా అరుదైన గౌరవం అని నిర్వి కుటుంబసభ్యులు తెలిపారు. రాయ్ చదరంగ అకాడమీ 2015లో స్థాపించబడిందని, యూఎస్, యూకే, యూఏఈ, ఆస్ట్రేలియాలోని విద్యార్థులు ఈ అకాడమీ ద్వారా శిక్షణ పొందుతున్నారని, త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు చేస్తున్నామని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. చివరగా, ఈ కార్యక్రమానికి హాజరైన చదరంగ కోచ్‌లు, ప్రేమికులు, బంధువులు, శుభాకాంక్షులు నిర్వి ప్రతిభను కొనియాడుతూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.

## ఎన్ఎండిసి కాలనీలో కార్పొరేటర్, అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి కాలనీ లో శుక్రవారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్ర మంలో డిఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజస్విని, కాంగ్రెస్ నాయకు లు సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, కాలనీవాసులు గోపీనాథ్, వెంకట్ రెడ్డి, గణేష్, శేఖర్ రెడ్డి, రాజు, సింగల్ రెడ్డి, కరీముల్లా, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



జూలై 7న ఏమార్పీయిస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ ఎన్బీటీనగర్ లో ఎమ్ ఆర్ పీ ఎస్ జెండా దిమ్మె ను కొందరు కూల్చివేసి వ ా ది గ ి ల న ు దూషించినందుకు నిరసన నిర్వహించారుమాదిగ మాదిగ ఉపకులాల సమాజానికి దిమ్మె కూల్చినవారు. క్షమాపణ చేప్పాలని. కూల్చినే చోటనే దిమ్మను ఏర్పాటు చేయలేని డిమాండ్ చేసారు. ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం ఎమ్ ఆర్ పీ ఎస్ నేతలు నిర్వగించారు.హైదరాబాద్ జిల్లా 15 నియోజకవర్గాల నేతలు నిరసనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్ ఎస్ పీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ ఇంజ%శీ% వెంకటస్వామి మాదిగ పాల్గొన్నారు. ముషీరాబాద్ మేజర్ న్యూస్ :

## అన్నదానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ . రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె. మనోజ్ రెడ్డి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. వైయస్సార్ చేసిన సేవలను గుర్తుచేసుకొని 500 మందికి మహా అన్నదానం నిర్వహించారు. అపర భగీరథుడు చూపిన బాట లో నడుచుకుంటాం అని మనోజరెడ్డి తెలిపారు. తెలంగాణ ముఖ్యమంతి రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ , ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలు ఉచిత బస్ ప్రయాణం, అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజల్లో కి తీసుకుని వెళ్తాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకునేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివ గౌడ్, రామారావు , లక్ష్మణ్ రావు, శశి రెడ్డి , శరత్, ప్రణయ్ రాజ్ పాల్గొన్నారు.

## సమగ్ర చికిత్స పద్ధతులతో క్యాన్సర్‌కు చెక్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సమగ్ర చికిత్స పద్ధతులతో క్యాన్సర్‌కు చెక్ పెట్టవచ్చని పార్క్‌వే క్యాన్సర్ సెంటర్ సీనియర్ కన్సల్టెంట్, మెడికల్ ఆంకాలజిస్టు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఆంగ్ పెంగ్ తియామ్ తెలిపారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం సుమారు 1.4 మిలియన్ల క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేసులలో అధిక శాతం మూడు, నాలుగో దశలలో గుర్తించబడుతున్నాయని చెప్పారు. దీంతో చికిత్స పద్ధతులు సంక్లిష్టంగా మారుతున్నాయన్నారు. ఈ పరిస్థితులలో మల్టీడిసిప్లినరీ పద్ధతితో చికిత్స ఉత్తమమైనదన్నారు. ఇది చికిత్స వేగాన్ని పెంచుతుందన్నారు. మరణాల శాతం తగ్గిస్తుందన్నారు. బతికే అవకాశాలను మెరుగుపరుస్తుందన్నారు. ఈ చికిత్స కేవలం వ్యాధిని నయం చేయడమే కాకుండా, ప్రతి దశలోనూ రోగికి మార్గనిర్దేశం చేస్తుందన్నారు. ఉదాహరణకు.. ఒక మహిళకు హెచ్ఈఆర్-2 పాజిటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ అయితే, మొదట గైనకాలజిస్టును కలవాలన్నారు. తర్వాత ఆ ట్యూమర్‌ను తీసి వేసే సర్జన్ దగ్గరకు వెళ్లాలన్నారు. శస్త్రచికిత్స కోసం ప్లాస్టిక్ సర్జన్‌ను కలవాలన్నారు. ఇవి అన్నీ విడిగా చేయాల్సి ఉంటుందన్నారు. అయితే, మల్టీడిసిప్లినరీ బృందంతో ఈ ప్రక్రియ మొత్తం ఒకే ప్రణాళికతో ఒకే స్థలంలో జరుగుతుందన్నారు.

ఇది రోగికి సమయం, శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని తెలిపారు. ఈ విధానం భారత్‌లో క్యాన్సర్ భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. వర్చువల్ నిపుణుల బృందాలు గ్రామీణ ప్రాంతాల వైద్యులకు మార్గదర్శనం చేస్తూ.. చికిత్స ప్రణాళికలు మెరుగుపరచడంలో తోడ్పడతారన్నారు. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వైద్య సేవల తేడాను తగ్గించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పార్క్‌వే క్యాన్సర్ సెంటర్ ఈ సేవలను ఎలాంటి అంతరాయం లేకుండా అందించగలిగే ప్రత్యేక స్థితిలో ఉందన్నారు. వ్యక్తిగత చికిత్స ప్రణాళికలో రోగుల అవసరాలు, ప్రత్యేక జన్యువుల స్వభావం, జీవనశైలిని పరిశీలించి అత్యంత కచ్చితమైన చికిత్స అందించడానికి సహాయపడుతుందని తెలిపారు. నిపుణులు కేసును విశ్లేషించి చికిత్స విధానాన్ని రూపొందిస్తారన్నారు. ఇది అత్యుత్తమ చికిత్సను అందించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. పరీక్షలు, చికిత్సలు, అపాయింట్‌మెంట్లను సమన్వయం చేయడం ద్వారా చికిత్స ప్రణాళికలు సరళతరం అవుతుందన్నారు. తద్వారా వేచి ఉండే సమయం గణనీయంగా తగ్గుతుందన్నారు. ఇది ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. చికిత్స కేవలం వైద్య పరిమితుల్లోనే కాకుండా, నొప్పి నివారణ, మానసిక ప్రశాంతత, పోషక సలహాలు తదితర సహాయ సేవల ద్వారా రోగి శారీరక, మానసిక ఆరోగ్యం దృష్టి పెడతామన్నారు. భారతదేశంలో క్యాన్సర్ చికిత్స ప్రమాణాలను మరింతగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## సాయిబాబా ఆలయాన్ని దర్శించిన బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గురుపౌర్ణమి సందర్భంగా మౌలాలి డివిజన్ పరిధిలోని ద్వారకామయి నగర్ ఫేస్ 1 కాలనీలోని సాయిబాబా దేవాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి హజరైన నాయకు లను, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కాలనీ అధ్యక్షుడు తోట నాగేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్కూలు బస్సు ఢీ కొని విద్యార్థికి తీవ్ర గాయాలు




కాప్రా, మేజర్ న్యూస్: కుషాయిగూడ లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ బస్సు ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఇదే పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న చైతన్య గోపిశెట్టి కుషాయిగూడ సుభాష్ చంద్ర నగర్ కాలనీకి చెందిన నుంచి సైకిల్ పై స్కూలుకు వస్తుండగా టిఎస్ 08యు1780 బస్సు ఢీ కొట్టడంతో చెయ్యి నుజ్జు నుజ్జుయ్యింది. దీంతో బాలుడిని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. యజమాన్యం నిర్లక్ష్యం పట్ల విద్యార్థి బంధువులు స్కూల్ ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

### కార్పొరేటర్ సునీత రాముయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తప్పించుకోవచ్చునని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాముయాదవ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో శుక్ర వారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమా న్ని ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నా రు.ఇళ్ళలోని చెత్తాచెదారం రోడ్లపై పారవేయ కుండా, ఇంటి ముందుకు వచ్చే జీహెచ్ఎంసీ స్వచ్ఛ రిక్షా కార్మికులకు అందజేయాలని సూచించారు. పాడైపోయిన టైర్లు, కొబ్బరి బొండాల వ్యర్థాలు, వాడని నీటి నిల్వ లను ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు. సీజ నల్ వ్యాధులు సంభవిస్తే సమీపంలోని పట్ట ణ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయిం చుకోవాలని కార్పొరేటర్ సునీత రాముయా దవ్ సూచించారు. బీఆ ర్ఎస్ నేత మేకల రాముయాదవ్, బైరు అని ల్, శానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన్మం సందర్భంగా శుక్రవారం బీజేపీ మీర్పేట్ హెచ్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్ మునుగంటి ఆధ్వర్యంలో సూర్యనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో గర్భిణీ స్రీలకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. –కాప్రా, మేజర్ న్యూస్

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు



దుండిగల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ సందర్భంగా శుక్రవారం లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సోదరులకు

స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి, మాజీ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుర్గం భాస్కర్, ఎపి మిథున్ రెడ్డి, పీసరి మహేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎస్.అరుణ్ కుమార్ చేనేతకారులకు చేసిన సేవలు మరువలేనివని



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణా హ్యాండ్లూమ్ డెవలెప్మెంట్ రీజినల్ హెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.అరుణ్ కుమార్ చేనేతకారులకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన తెలంగాణా హ్యాండ్లూమ్ జాతీయ పురస్కార అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని చేనేతకళాకారులు, చేనేత ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం చేనేతకారులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర టెక్స్టైల్స్ మంత్రిత్వశాఖ తెలంగాణా రాష్ట్ర చేనేత సేవా కేంద్రానికి, ఆఫీసర్ కు ప్రొడక్ట్ అండ్ డిజైన్ డెవలెప్మెంట్ విభాగంలో జాతీయ పురస్కారానికి నామినేట్ చేయడం, మేము చేసిన సేవలను గుర్తించి కేంద్రం ఈ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ఆగష్టు 7న ఢిల్లీలో నిర్వహించే 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయి అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకుంటున్నామన్నారు. చేనేతకారుల అభ్యున్నతికి తెలంగాణా సేవాకేంద్రం అనేక సంక్షేమ పథకాలు, పెంక్షన్స్, పిల్లలకు స్కాలర్షిప్స్, అధునాతన టెక్నాలజీతో జకాట్ మిషన్స్, డిజిటల్లో శిక్షణను అందించామని, విదేశాల్లో సైతం వారి ఉత్పత్తులను వినియోగదారులకు అందించేలా చాలా సేవా కార్యక్రమాలను నిర్వహించిందని పేర్కొన్నారు. తెలంగాణాకు జాతీయ అవార్డు రావడం తొలిసారని, ఈ అవార్డు నాలో మరింత భాధ్యతను పెంచిందని, మా కేంద్రాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళతానని తెలిపారు.

## నా చివరి శ్వాసవరకు సమాజ సేవ-హిందూ సమాజ హక్కులకోసంం నా గొంతుకను నివపిస్తా-ఎమ్మెల్యే టీ. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్, మేజర్న్యూస్ః భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డాజీ తన రాజీనామాను శుక్రవారం ఆమోదించిం దని,తాను ఈ నిర్ణయం ఏ పదవి,అధికారం,వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలే దని గోషామహల్ నియోజ కవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ జారీ చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేను హిందూత్వంకు సేవ చేయడానికి పుట్టాను,నా చివరి శ్వాసవరకు హిందూత్వంకోసం పనిచేస్తూనే ఉంటానని ఆయన చెప్పారు. హందూత్వ,సనాతన ధర్మాన్ని రక్షించడానికి తాను ఎల్లప్పుడు పూర్తి భక్తి,నిజాయితీగా పనిచేస్తానని,తెలంగాణలో బి.జె.పి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే కలతో పగలు,రాత్రి పనిచేసిన లక్షలాది మంది బి.జె.పి. కార్యకర్తల బాధను తాను డిల్లీకి పూర్తిగా తెలియజేయలేకపోయానని ఆయన పేర్కొన్నారు. తాను గత 11 సంవత్సరాలకిత్రం బి.జె.పి. పార్టీలో చేరానని,ప్రజలకు సేవ చేయడం,దేశానికి సేవ చేయడం, హిందూత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో తాను బి.జె.పి.లో చేరాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలిపారు. బి.జె.పి. పార్టీ ఆధీష్టానం తనమీద ఎంతో నమ్మకం ఉంచి,తెలంగాణ అసెంబ్లీ ఏన్నికల్లో గోషామహల్ నియోజకవర్గంనుంచి మూడు సార్లు ఏమ్మెల్యే టిక్కెట్నను ఇచ్చిందని,తానుసైతం మూడు సార్లు స్థానిక ప్రజల,పార్టీ కార్యకర్తల కృషితో ఏన్నికల్లో ఘన విజయం సాధించానని,అందుకు తనకు అన్ని విధాలుగా సహకరించిన వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ,హిందూ సమాజ హక్కులకోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటానని ఏమ్మెల్యే టి. రాజాసింగ్ తెలిపారు.

## ఆలయాల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది : అదం సంతోష్ కుమార్

హైదరాబాద్, మేజర్న్యూస్ : సికింద్రాబాద్ చిలకలగూడ లోని అతి పురాతనమైన కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ దేవాలయానికి నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈరోజు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నూతన కమిటీకి సంబంధించిన లెటర్ ను కంటేసైడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కు అందచేశారు. ఈ సందర్భంగా అదం సంతోష్ మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకలప్పన చేయాలని ఉత్సవ కమిటి సభ్యులకు అదం సంతోష్ సూచించారు. దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పదవి ఆకాంక్షతో కాకుండా దేవునికి సేవచేయాలనే దృక్పదంతో ఉండాలని కోరారు.

**కమిటీ కార్యవర్గం:** 1. గుంటి కృష్ణ 2. అమృత్ 3. దేవేందర్ యాదవ్ 4. జగన్ రెడ్డి 5. బండారి శ్రీనివాస్ 6. సుద్దుల జానకి 7. కేబీ. ధర్మవీర్



## హైదరాబాద్‌లో యు.పి.ఐ.టి.ఎస్ 2025 రోడ్‌షో ఘనంగా

**ఉత్తరప్రదేశ్ ట్రేడ్ షోకు మద్దతుగా పరిశ్రమల ప్రతినిధుల సన్నాహక సమావేశం.**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2025 ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండో అంతర్జాతీయ రోడ్‌షోను హైదరాబాద్‌లోని ఫిక్కీ భవనంలో నిర్వహించారు. కార్యక్రమానికి యు.పి ఎంఎస్ఎంఈ, ఖాదీ, హ్యాండ్లూమ్ శాఖ మంత్రి రాకేష్ సచన్ ముఖ్య అతిథిగా హాజరై, “ఉత్తరప్రదేశ్ ఇప్పుడు దేశ అభివృద్ధికి ఇంధనంగా మారుతోంది,” అన్నారు. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ఎగుమతిదారులు పాల్గొన్నారు. యు .పి అదనపు పరిశ్రమల కమిషనర్ శ్రీ రాజ్ కమల్ యాదవ్ మాట్లాడుతూ, యు.పి.ఐ.టి.ఎస్ దేశంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న తొలి అంతర్జాతీయ ట్రేడ్ ఫెయిర్” అని తెలిపారు. గత ఏడాది ఈ వేదిక ద్వారా ?500%-?%600 కోట్ల వ్యాపారం జరిగిందని పేర్కొన్నారు. ఫిక్కీ అధ్యక్షుడు సురేష్ కుమార్ సింఘాల్, ఐ. ఈ .ఎం.ఎల్ సి.ఈ. వో సుదీప్ సర్కార్, ఫిక్కీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవికుమార్ పాల్గొన్నారు. సెప్టెంబర్ 25%-%29 తేదీల్లో గ్రేటర్ నోయిడాలో జరగనున్న షో 2025లో 2400కి పైగా ఎగ్జిబిటర్లు, 70 దేశాల నుంచి 550 అంతర్జాతీయ బయ్యర్లు పాల్గొననున్నారు. ?2000 కోట్లకు పైగా వ్యాపారం జరిగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల పరిశ్రమల కలయికతో దేశీ-విదేశీ మార్కెట్లలో కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏడుగుడుల పోచమ్మ దేవాలయంలో జరిగే బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలంటూ మాజీ మంత్రి తలసానికి ఆహ్వాన పత్రం అందజేత



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః నాంపల్లిలోని ఏడుగుడుల శ్రీపోచమ్మ అమ్మవారి దేవాలయంలో ఈనెల 20వ తేదిన జరిగే బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలంటూ బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్ఛార్జ్ సిహెచ్.ఆనంద్కుమార్గౌడ్ ప్రత్యేకంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గృహనికివెళ్ళి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ అగర్వాల్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు ఘనస్వాగతం

★సుప్రీంకోర్టు సి.జె జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన ప్రముఖులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జూలై 11): రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌కు శుక్రవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌తో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పగిడిగంటం నర్సింహ్మలకు రాష్ట్ర హై కోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, డీజీపీ డాక్టర్ జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సైబరాబాద్ కమీషనర్‌తో పాటు ఏ.జి. సుదర్శన్‌రెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

# రౌడీ మూకలతో ప్లాట్ కబ్జాకు యత్నం

- వాచ్ మెన్ పై దాడి చేసి ఖాళీ చేసి చేయించే ప్రయత్నం.
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.
- అన్ని పత్రాలు ఉన్నా ఆదుకునే వారే లేరా...?



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత 20 సంవత్సరాల క్రితం గోపాల్ నగర్ లో తాము కొనుగోలు చేసిన ప్లాట్ ను కొందరు పట్టపగలే దౌర్జన్యంగా రాజు యాదవ్ అతని అనుచరులు రౌడీయిజం చేస్తూ తమ ప్లాట్ ను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పాలడుగు నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ నాగేశ్వరరావు ఓ పత్రిక ప్రకటనను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇదేవిధంగా దౌర్జన్యం చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకున్నారని తెలిపారు. నా ప్లాట్ లో ఉన్న రెండు గదుల్లో ఒక గదిలో వాచ్ మెన్ నివాసం ఉంటుండగా అతన్ని అతని కుటుంబాన్ని చంపేస్తామంటూ బెదిరించి దౌర్జన్యంగా వారి సామాన్లను రోడ్డుపైకి విసిరేశారన్నారు. ఎంతో కాలంగా మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని గోపాల్ నగర్ లో మా ప్లాట్ నంబర్ 802 కు పూర్తి హక్కుదారులుగా రిజిస్టర్డ్ దస్తావేజుల ద్వారా కొనుగోలు చేసి గదులు నిర్మించి చుట్టూ ఫెన్సింగ్ (ప్రహరీ) ఏర్పాటు చూసుకోవడం జరిగిందన్నారు. మా ప్లాట్ కు కరెంట్ కనెక్షన్, మున్సిపల్ టాక్స్, వాటర్ కనెక్షన్ ఎల్ఆర్ యస్ తో పాటు అన్ని పత్రాలు ఉండి నేను పొజిషన్ లో ఉన్నానాన్నారు. గత ఫిబ్రవరి నెలలో కూడా ఇదే విధంగా రాజు యాదవ్ దౌర్జన్యంగా బెదిరింపులకు దిగి కబ్జాకు యత్నించగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి పోలీసులు స్పందించి చర్యలు తీసుకున్నారన్నారు. శుక్రవారం మళ్లీ కొందరుకబ్జాదారులు రౌడీలను తీసుకొని వచ్చి మా ప్లాట్ లో నివాసం ఉన్న వాచ్ మెన్ కుటుంబాన్ని బెదిరించి సామాన్లను రోడ్డుపై పారేసి స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో తాను సైబరాబాద్ కమిషనర్ మహంతి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో రెండు సార్లు కబ్జాకు యత్నించిన రాజు యాదవ్ మళ్లీ తన అనుచరులు రౌడీలతో వచ్చి ఖబ్జా చేస్తున్నా పోలీసులు కనీసం చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. రాజు యాదవ్ రాజకీయ అండదండలతో కబ్జాలకు పాల్పడుతున్న పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు.

## దశలవారీగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యగా నిరంతరం కృషి చేస్తున్నామని అలాగే స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను దశలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన కాలనీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పలువురు కలిశారు. ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. శంభీపూర్ క్రిష్ణ సానుకూలంగా స్పందించి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి సేవ చేయాలని కూన శ్రీశైలం గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్ణయాలు, బలోపేత అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజవర్గల ఇంచార్జ్ లు, అబ్సర్వర్స్ పారిజాత నర్సింహా రెడ్డి, దుర్గం భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావు నగర్‌లో గెలాక్సీ డెంటల్ కేర్ ప్రారంభం



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలోని ఏ ఎస్ రావు నగర్ లో డాక్టర్ సుధాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన గెలాక్సీ డెంటల్ కేర్ క్లినిక్ ను శుక్రవారం ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బిజేపీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. అనుభవజ్ఞులైన వైద్యులతో ఇంప్లాంట్లు, అలైనర్లు మరియు కాస్మెటిక్ డెంటిస్ట్రీ నిపుణులతో సేవలందిస్తున్న గెలాక్సీ డెంటల్ కేర్ క్లినిక్ ఏ ఎస్ రావు నగర్ వాసులకు అందుబాటులో ఉందన్నారు. హైదరాబాద్‌లో అత్యంత విశ్వసనీయమైన దంత సంరక్షణ గొలుసుగా ఉన్నందుకు మేము గెలాక్సీ డెంటల్ కేర్‌లో గర్విస్తున్నామని తెలిపారు. నగరం అంతటా 6 శాఖలతో, మేము ప్రపంచ స్థాయి దంత సేవలను మీ పరిసరాలకు దగ్గరగా తీసుకువస్తామన్నారు. తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ మరియు కఠినమైన అంతర్జాతీయ స్టెరిలైజేషన్ ప్రమాణాలను అనుసరిస్తామన్నారు. పిల్లల నుండి వృద్ధుల వరకు, మేము ప్రతి చిరునవ్వుకు వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందిస్తామన్నారు.. వేలాది మంది సంతోషంగా ఉన్న రోగులు మా నాణ్యత మరియు నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తారు. ఆరోగ్యకరమైన, అందమైన మరియు నమ్మకంగా ఉండే చిరునవ్వులను సృష్టించడంలో మేము నమ్ముతాము. గెలాక్సీలో, మీ సౌకర్యం మరియు భద్రత ఎల్లప్పుడూ మా ప్రధాన ప్రాధాన్యతలు. మమ్మల్ని సందర్శించండి మరియు గెలాక్సీ డెంటల్ కేర్ నిజంగా చిరునవ్వులను సృష్టించడం అని ఎందుకు అర్థం చేసుకుంటుందో అన్నారు

## ముజీబ్‌హుస్సేనీకి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన స్కూల్ ఎడ్యుకేషన్ -టిఎన్‌జివో జిల్లా కార్యవర్గ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా యూనియన్,టిఎన్‌జివో స్కూల్ ఏడ్యుకేషన్ తరపున అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు ఎం.భాస్కర్,బి. రవి,ఏ.రేగేష్,జయంతిరెడ్డి,ఎం.వై.రవి,జిల్లా యూనియన్ కార్యదర్శి కురాడి శ్రీనివాస్,వైదిక్,బి.శంకర్,ఖాలీద్ ,శ్రీధర్,టి.రాజు, రాజ్‌కుమార్,హరీష్,ఉస్మాన్, రామకృష్ణరెడ్డి తదితరులుకల్సి ముజీబ్‌హుస్సేనీని ఘనంగా సత్కరించి, కేక్ తినిపించి,జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

## ముజీబ్‌హుస్సేనీ జన్మదినోత్సవం సందర్భంగా ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన టిఎన్‌జివో యూనిట్ నేతలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కోఠిలోని ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో యూనిట్ అధ్యక్షులు తూంకుంట రాజు ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్ విచ్చేసి,రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. అనిల్‌కుమార్,టిఎన్‌జివో జిల్లా నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్,వైదిక్,శ్రీధర్, యూనిట్ భాస్కర్,రవి, రాజ్‌కుమార్ తదితరులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## లాల్‌దర్వాజా బోనాల ఉత్సవాలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు-నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లాల్ దర్వాజాలోని చారిత్రాత్మకమైన సింహవాహనీ శ్రీమహంకాళి అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆలయంలో అమ్మవారి శిఖర పూజ,ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొని,అనంతరం అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ సింహవాహిని శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని,1908లో ఈ ఆలయ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో,వరదలు,ప్లేగు వ్యాధి వ్యాపించి,సుమారు 50వేల మంది ప్రజలు మరణించారని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో హైదరాబాద్ జనాభా కేవలం 4లక్షలే ఉండదని,నాడు నిజాం మీర్ మహబూబ్ అలీఖానప్రధాన మంత్రి కిషన్ ప్రసాద్ సలహా మేరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించడంతో మూసినదిలో వరదలు,వ్యాధులు తగ్గుముఖం పట్టాయని,అప్పటినుంచి ఆషాడ మాసంలో బోనాలు జరుపుకోవడం అనావాయితీ వస్తుందని ఆయన చెప్పారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తుందన్నారు. గోల్కొండ బోనాలు,బల్కంపేట బోనాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని,ముందస్తు చర్యలో భాగంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా జేబు దొంగతనాలు,చైన్ స్నాచింగ్,ఈవ్ టీజింగ్‌వంటి వి జరుగకుండా షీ టీమ్ బృందాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,డి.సి.పి. కె. అపూర్వరావు, స్నేహ మెహ్రా,ట్రాఫిక్ డి.సి.పి. ఆర్. వేంకటేశ్వర్లు,ఇతర అధికారులు,ఆలయ కమిటీ చైర్మన్ బి. మారుతి యాదవ్‌తోపాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు